అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

قَالَ رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمْ "خَيْرُكُمْ مَنْ تَعَلَّمَ الْقُرْآنَ وَعَلَّمَهُ" (بخاری حدیث: ۴۶۳۹)

మహనీయ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రవచించారు :"ఖైరుకుమ్ మన్ తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమహు" (సహీహ్ బుఖారీ – హదీసు నెం. 4639)
(ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పేవాడే మీలో అందరికన్నా శ్రేష్ఠుడు)

## సులభ శైలిలో

# పవిత్ర ఖుర్ఆన్

## (అనువాదం, వ్యాఖ్యానం)

సంకలనం : **మౌలానా అబ్దుస్సలామ్ ఉమరి**

తెలుగు అనువాదం : **మౌలానా జాకిర్ ఉమరీ**

**ఆలిమా సుహైరా షేఖ్**
అక్కయ్యగారి సహాయ సహకారాలతో
ఈ "పవిత్ర ఖుర్ఆన్" ముద్రించబడింది.

ఈ ఖుర్ఆన్ వ్యాఖ్యానానికి విశ్వవిఖ్యాత తఫ్సీర్లు అయిన తఫ్సీర్ ఇబ్నె కసీర్, మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ గారి తర్జుమానుల్ ఖుర్ఆన్, సఊదీ అరబ్ నుండి ప్రచురించబడిన అహ్సనుల్ బయాన్, డా. లుఖ్మాన్ గారి తఫ్సీర్ 'తైసీరుర్రహ్మాన్', మౌలానా అబ్దుర్రహ్మాన్ కీలానీ గారి 'తైసీరుల్ ఖుర్ఆన్', మౌలానా సనావుల్లా అమృత్‌సరీ గారి 'తఫ్సీరె సనాయి'లను ఆధారంగా చేసుకోవటం జరిగింది.

*ప్రకాశకులు :*

**ఖుర్ఆన్ పబ్లిషింగ్ సెంటర్** (రిజిష్టర్డ్ నెం. 601)
8-1-143/యం.బి./1, మినీ బృందావన్ కాలనీ, టోలీ చౌకీ,
హైదరాబాద్ – 500 008 (ఆంధ్రప్రదేశ్)
సెల్ నెం. 9440724403

# విషయ సూచిక


| క్ర.సంఖ్య సూరా పేరు | పేజి | క్ర.సంఖ్య సూరా పేరు | పేజి |
|---|---|---|---|
| 01. అల్ ఫాతిహా | 1 | 28. అల్ ఖసస్ | 853 |
| 02. అల్ బఖర | 5 | 29. అల్ అన్కబూత్ | 875 |
| 03. ఆలి ఇమ్రాన్ | 105 | 30. అర్ రూమ్ | 891 |
| 04. అన్ నిసా | 162 | 31. లుఖ్మాన్ | 905 |
| 05. అల్ మాయిద | 240 | 32. అస్ సజ్దహ్ | 914 |
| 06. అల్ అన్ ఆమ్ | 293 | 33. అల్ అహ్జాబ్ | 921 |
| 07. అల్ ఆరాఫ్ | 340 | 34. సబా | 943 |
| 08. అల్ అన్ఫాల్ | 400 | 35. ఫాతిర్ | 956 |
| 09. అత్ తౌబా | 422 | 36. యాసీన్ | 968 |
| 10. యూనుస్ | 462 | 37. అస్ సాఫ్ఫాత్ | 983 |
| 11. హూద్ | 492 | 38. సాద్ | 1001 |
| 12. యూసుఫ్ | 525 | 39. అజ్ జుమర్ | 1014 |
| 13. అర్ రాద్ | 553 | 40. అల్ మూ'మిన్ | 1034 |
| 14. ఇబ్రాహీమ్ | 567 | 41. హా మీమ్ అస్ సజ్దహ్ | 1053 |
| 15. అల్ హిజ్ర్ | 581 | 42. అష్ షూరా | 1068 |
| 16. అన్ నహ్ల | 591 | 43. అజ్ జుఖ్రుఫ్ | 1082 |
| 17. బనీ ఇస్రాయీల్ | 622 | 44. అద్ దుఖాన్ | 1097 |
| 18. అల్ కహఫ్ | 651 | 45. అల్ జాసియహ్ | 1104 |
| 19. మర్యమ్ | 682 | 46. అల్ అహ్ఖాఫ్ | 1112 |
| 20. తాహా | 701 | 47. ముహమ్మద్ | 1122 |
| 21. అల్ అంబియా | 723 | 48. అల్ ఫత్హ్ | 1131 |
| 22. అల్ హజ్ | 743 | 49. అల్ హుజురాత్ | 1140 |
| 23. అల్ మూ'మినూన్ | 762 | 50. ఖాఫ్ | 1146 |
| 24. అన్ నూర్ | 781 | 51. అజ్ జారియాత్ | 1153 |
| 25. అల్ ఫుర్ఖాన్ | 799 | 52. అత్ తూర్ | 1162 |
| 26. అష్ షుఅరా | 814 | 53. అన్ నజ్మ్ | 1169 |
| 27. అన్ నమ్ల్ | 835 | 54. అల్ ఖమర్ | 1177 |

| | | | |
|---|---|---|---|
| 55. అర్ రహ్మాన్ | 1185 | 85. అల్ బురూజ్ | 1340 |
| 56. అల్ వాఖిఅహ్ | 1193 | 86. అత్ తారిఖ్ | 1344 |
| 57. అల్ హదీద్ | 1200 | 87. అల్ ఆలా | 1347 |
| 58. అల్ ముజాదిలహ్ | 1208 | 88. అల్ గాషియహ్ | 1350 |
| 59. అల్ హష్ర్ | 1216 | 89. అల్ ఫజ్ర్ | 1353 |
| 60. అల్ ముమ్తహినహ్ | 1223 | 90. అల్ బలద్ | 1356 |
| 61. అస్ సఫ్ | 1230 | 91. అష్ షమ్స్ | 1359 |
| 62. అల్ జుముఅహ్ | 1235 | 92. అల్ లైల్ | 1362 |
| 63. అల్ మునాఫిఖూన్ | 1238 | 93. అజ్ జుహా | 1365 |
| 64. అత్ తగాబున్ | 1242 | 94. అలమ్ నష్రహ్ | 1367 |
| 65. అత్ తలాఖ్ | 1246 | 95. అత్ తీన్ | 1368 |
| 66. అత్ తహ్రీమ్ | 1250 | 96. అల్ అలఖ్ | 1371 |
| 67. అల్ ముల్క్ | 1254 | 97. అల్ ఖద్ర్ | 1375 |
| 68. అల్ ఖలమ్ | 1260 | 98. అల్ బయ్యినహ్ | 1377 |
| 69. అల్ హాఖ్ఖ | 1268 | 99. అజ్ జిల్'జాల్ | 1379 |
| 70. అల్ మఆరిజ్ | 1274 | 100. అల్ ఆదియాత్ | 1381 |
| 71. నూహ్ | 1280 | 101. అల్ ఖారిఅహ్ | 1383 |
| 72. అల్ జిన్న్ | 1284 | 102. అత్ తకాసుర్ | 1385 |
| 73. అల్ ముజ్జమ్మిల్ | 1290 | 103. అల్ అస్ర్ | 1387 |
| 74. అల్ ముద్దస్సిర్ | 1294 | 104. అల్ హుమజహ్ | 1388 |
| 75. అల్ ఖియామహ్ | 1300 | 105. అల్ ఫీల్ | 1389 |
| 76. అద్ దహ్ర్ | 1304 | 106. ఖురైష్ | 1391 |
| 77. అల్ ముర్సలాత్ | 1310 | 107. అల్ మాఊన్ | 1392 |
| 78. అన్ నబా | 1315 | 108. అల్ కౌసర్ | 1393 |
| 79. అన్ నాజిఆత్ | 1320 | 109. అల్ కాఫిరూన్ | 1395 |
| 80. అబస | 1323 | 110. అన్ నస్ర్ | 1397 |
| 81. అత్ తక్వీర్ | 1326 | 111. అల్ లహబ్ | 1399 |
| 82. అల్ ఇన్'ఫితార్ | 1330 | 112. అల్ ఇఖ్లాస్ | 1401 |
| 83. అల్ ముతఫ్ఫిఫీన్ | 1333 | 113. అల్ ఫలఖ్ | 1403 |
| 84. అల్ ఇన్'షిఖాఖ్ | 1337 | 114. అన్ నాస్ | 1405 |

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

# తొలి పలుకులు

సర్వ స్తోత్రాలు సర్వలోక ప్రభువైన అల్లాహ్‌కే శోభిస్తాయి. ఆయన అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడు. సకల లోకాల కొరకు కారుణ్యంగా పంపబడిన అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం)పై ఆయన కుటుంబీకులపై, ఆయన ప్రియ సహచరులపై శాంతీ శుభాలు కురియుగాక!

**ఖుర్‌ఆన్ ప్రాముఖ్యం :**

దివ్య ఖుర్‌ఆన్ గొప్పదనాన్ని గురించి పరమ ప్రభువు ఇలా సెలవిచ్చాడు :

انا انزلناه فی لیلة القدر (سورة القدر)

**"నిశ్చయంగా మేము దీనిని ఘనమైన రాత్రియందు అవతరింపజేశాము." (అల్ ఖద్ర్ : 1)**

మానవ జాతుల ఉత్థాన పతనాలను శాసించే గ్రంథ రాజమిది. మనుషుల దశ దిశలను మలచడానికి ఈ గ్రంథం అవతరించింది. ఖుర్‌ఆన్ ప్రవక్త ప్రియ సహచరుల (రజి) జీవితాలలో అనూహ్యమైన మార్పును తీసుకువచ్చింది. ఖుర్‌ఆన్‌కు పూర్వం వారు అనామకులు, దరిద్రులు, విద్యాగంధం సోకని అనాగరికులు. నీతి నడవడికలు, సభ్యతా సంస్కృతులకు ఆమడ దూరాన ఉన్న మొరటు జనులు. వారికి ఖుర్‌ఆన్ నైతిక నియమావళిని ప్రసాదించింది. సంస్కారం నేర్పింది. అధికారాన్ని, ఐశ్వర్యాన్ని వొసగింది. గౌరవోన్నతుల్ని ప్రసాదించింది.

కాని –

నేడు ప్రపంచమంతటా ముస్లింలు అధోగతిలో ఉన్నారు. దానికి కారకులు ఎవరో కాదు, స్వయంగా వారే. వారు తమ విధివ్రాతను మార్చుకోవాలంటే, తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలంటే ఖుర్‌ఆన్‌ను ఆశ్రయించటం తప్ప మరో మార్గాంతరం లేదు. నేడు మనమంతా ఖుర్‌ఆన్‌ను హృదయానికి హత్తుకోవాలి. ఖుర్‌ఆన్‌ను పఠించాలి. ఖుర్‌ఆన్ ప్రకారం ఆచరించాలి. ఖుర్‌ఆన్ ఉపదేశాలను ప్రపంచానికి అందజేయాలి.

ఖుర్‌ఆన్ ఘనతను గురించి ఏమని చెప్పేది? ఎలా చెప్పేది? ఈ గ్రంథం అవతరించిన రేయి ఘనమైన రేయి (లైలతుల్ ఖద్ర్)గా అభివర్ణించబడింది. ఇది అవతరించిన మాసం పవిత్ర రమజాన్ మాసంగా వినుతి కెక్కింది. ఇది అవతరించిన నగరం శాంతి నగరంగా ఖ్యాతి గడించింది. ఈ గ్రంథాన్ని అందజేసిన ప్రవక్త (స) జగత్ప్రవక్తగా వెలుగొందారు. ఈ గ్రంథం ప్రసాదించబడిన సమాజం శ్రేష్ఠ సమాజంగా పిలువబడింది.

**ఖుర్‌ఆన్ ప్రాశస్త్యం :**

కారుణ్య ప్రభువైన అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : قد جاء کم بینة من ربکم و هدی و رحمة (الانعام ۱۵۷)

**"ఇప్పుడు మీ వద్దకు మీ ప్రభువు తరఫు నుంచి ఒక స్పష్టమైన గ్రంథం, మార్గదర్శక సాధనం మరియు కారుణ్యం వచ్చేసింది." (అల్ అన్ ఆమ్ : 157)**

దివ్య ఖుర్‌ఆన్‌లో ప్రస్తావనకు రాని విషయమంటూ లేదు. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు :

**"మేము నీపై ఈ గ్రంథాన్ని అవతరింపజేశాము. అందులో ప్రతి విషయం విశదీకరించబడింది. అది మార్గదర్శకం మరియు కారుణ్యం." (అన్ నహ్ల్ : 89)**

ఆ తరువాత సృష్టికర్త సమస్త జనులను ఉద్దేశించి ఈ విధంగా సెలవిచ్చాడు :

**"నా మార్గాన్ని (ఖుర్‌ఆన్‌ని) అవలంబించేవాడు దారి తప్పటంగానీ, ప్రయాసకు లోనవటంగానీ జరగదు." (తాహా : 123)**

దేవుని అంతిమ ప్రవక్త (సఅసం) వారు ఇలా ఉపదేశించారు :

**"మీలో ఖుర్‌ఆన్‌ని అభ్యసించి, ఇతరులకు కూడా బోధపరచేవాడే ఉత్తముడు." (బుఖారీ)**

ఈ నేపథ్యంలో ఇమామ్ ఇబ్నె ఖయ్యిమ్ (రహ్మ.లై) గారి ఉపదేశం గమనించదగినది. ఆయన ఇలా అన్నారు :

"నీవు ఖుర్‌ఆన్ ద్వారా లబ్ది పొందాలనుకున్నప్పుడు దాన్ని పఠించే సమయంలోనూ, వినే సమయంలోనూ ఏకాగ్రతను పొందు. నీ మనసులోని ఇతరత్రా ఆలోచనల్ని అలా ప్రక్కనపెట్టు. చెవి యొగ్గి విను. అది నిన్ను ఉద్దేశించి ఉపదేశిస్తున్నట్లే తలంచు. నీతో సంభాషించేదెవరో ఆలోచించు! ఇది దైవ వాక్కు. దైవం తన మాటను తన ప్రవక్త చేత చెప్పించాడు."

**"హృదయాన్ని కలిగి ఉండి లేదా శ్రద్ధగా ఆలకించి, సావధానంగా మసలుకునే ప్రతి వ్యక్తికీ ఇందులో హితబోధ కలదు." (ఖాఫ్ : 37)**

ఏ రాజ్యాధికారి వద్దనుంచైనా మీ పేర లేఖ వచ్చిందనుకోండి, ఆ లేఖలోని సూచనను చదివి తెలుసుకునేవరకూ మీ ఆత్రుతకు అంతు ఉండదు. మరి అల్లాహ్ తరఫు నుంచి వచ్చిన ఈ సందేశం ఎంత గొప్పదో, దాన్ని తెలుసుకోవటానికి ఇంకెంత ఆత్రుత ఉండాలో కాస్త ఆలోచించండి!

అసలు ఖుర్‌ఆన్ ఎందుకు అవతరింపజేయబడింది?

ఈ గ్రంథాన్ని అల్లాహ్ నిజాయితీపరుడైన తన ప్రవక్త (సఅసం)పై అవతరింపజేశాడు. తద్వారా జనులకు శుభవార్త వినిపించటానికి, వారిని హెచ్చరించ టానికి, దైవాజ్ఞతో ఆయన వైపునకు పిలవటానికి ఈ ఏర్పాటు చేశాడు. దైవప్రవక్త (సఅసం) స్వయంగా ఈ గ్రంథానుసారం ఆచరించి కారుణ్యమూర్తిగా వెలుగొందారు. హదీసులో వచ్చిన ఒక సంఘటన ప్రకారం ఒక ప్రియ సహచరుడు ప్రవక్త (స) గుణగణాల గురించి అమ్మ ఆయిషా (ర.అన్హా) గారిని ఆరా తీయగా, "ఆయన (సఅసం) గుణగణాలు ఖుర్‌ఆన్‌కు ప్రతిబింబంగా ఉండేవి" అని ఆమె సమాధానమిచ్చారు.

ప్రవక్త సహచరుల పరిస్థితి కూడా ఇదే – వారు ఖుర్‌ఆన్‌ను కంఠస్థం చేసుకునేవారు. ఖుర్‌ఆన్‌ను లిఖించేవారు. ఖుర్‌ఆన్‌ను అత్యధికంగా పారాయణం చేసేవారు. ఖుర్‌ఆన్‌పై చింతన చేసేవారు. ఖుర్‌ఆన్‌నే తీర్పరిగా పరిగణించేవారు. తమ దైనందిన సమస్యలను, జీవన వ్యవహారాలను ఖుర్‌ఆన్ వైపునకే మళ్లించేవారు. ఖుర్‌ఆన్ బోధించే సంస్కారాన్ని అలవరచుకునేవారు.

ఖుర్‌ఆన్ మూలముగానే జనులు తండోప తండాలుగా ఇస్లాం ధర్మంలో ప్రవేశించారు. ఖుర్‌ఆన్ స్ఫూర్తితోనే వారు రాజ్యాలను జయించారు. ఖుర్‌ఆన్ ద్వారానే ఎన్నో జాతుల జీవన దశ మలచబడింది. ఎన్నో అనాగరిక జాతులు ఖుర్‌ఆన్‌ను తమ జీవన సంవిధానంగా చేసుకుని ప్రపంచంలో గౌరవోన్నతులను పొందాయి. ఖుర్‌ఆన్ మూలముగానే ప్రవక్త ప్రియ సహచరులు కీర్తి శిఖరాల అంబరాలను చుంబించారు.

ఒకప్పుడు ఖుర్‌ఆన్ అనుయాయులు సభ్యతా సంస్కృతుల దృష్ట్యా అత్యుత్తమ మానవ సముదాయంగా వెలుగొందారు. కాని ఈనాడు పరిస్థితి అధ్వాన్నంగా ఎందుకు ఉంది? మనలోని స్వీకృత గుణం ఎందుకు క్షీణిస్తోంది? విజయాలు మనల్ని ఎందుచేత వరించటం లేదు? మనపై ఎందుకు ప్రకృతి ప్రకోపిస్తోంది? చరిత్ర పుటల్ని త్రిప్పి చూస్తే అవగతమయ్యే అతి పెద్ద కారణం ఒక్కటే – మనం ఖుర్‌ఆన్ ఉపదేశాలను విస్మరించాము. ఖుర్‌ఆన్‌తో మన సంబంధం బలహీనపడింది. దైవప్రవక్త (సఅసం) ఏమన్నారో తెలుసా!? "అల్లాహ్ ఈ గ్రంథం మూలంగా కొందరికి గౌరవం ప్రసాదిస్తాడు. మరి కొందరిని పరాభవం పాల్జేస్తాడు." (ముస్లిం)

ద్వితీయ ఖలీఫా హజ్రత్ ఉమర్ ఫారూఖ్ (రజి) స్వయంగా హాఫిజె ఖుర్ఆన్. ఆయన ఖిలాఫత్ కాలంలో ఏ వ్యక్తి అయినా ప్రభుత్వ సలహామండలి సభ్యుడుగా నియుక్తమవ్వాలంటే అతడు ఖుర్ఆన్‌ను ఆద్యంతం కంఠస్థం చేసినవాడై ఉండాలి లేదా ఖుర్ఆన్‌లో విద్వాంసుడై ఉండాలి. ఆయన పరిపాలనా కాలంలో జరిగిన ఒక సంఘటన – హజ్రత్ నాఫె బిన్ హారిస్ (రజి)ను ఆయన మక్కా గవర్నర్‌గా నియమించారు. ఒకసారి మక్కా గవర్నర్ దూర ప్రదేశానికి వెళ్ళవలసి వచ్చినపుడు, తన స్థానంలో అబ్దుర్రహ్మాన్ అబ్జీ (రజి)ని తాత్కాలిక గవర్నర్‌గా చేసి వెళ్ళారు. ఈ విషయం తెలిసిన ఖలీఫా (ఉమర్) నాఫె (రజి)ని పిలిపించి, "ఇంతకీ ఆ వ్యక్తి ఎవరు?" అని వాకబు చేశారు. "ఆయన ఒక బానిస వ్యక్తి. కాని దివ్య ఖుర్ఆన్ విద్వాంసుడు. ఆస్తి పంపకాల విద్యలో నిపుణుడు" అని నాఫె (రజి) వివరించిన మీదట ఖలీఫా సంతోషించారు. ఆయన (రజి) ఇలా అభిప్రాయపడ్డారు : "దైవప్రవక్త (సఅసం) సత్యం పలికారు. ఆయన (స) పలికినట్లు అల్లాహ్ ఈ గ్రంథం మూలంగా కొందరికి గౌరవోన్నతుల్ని ప్రసాదిస్తాడు. మరి కొందరిని అవమానపరుస్తాడు (అంటే – దివ్య ఖుర్ఆన్‌ను హృదయానికి హత్తుకున్న వారిని వృద్ధిలోకి తెస్తాడు. ఖుర్ఆన్‌ను విడిచిపెట్టిన వారిని అధోగతికి నెట్టివేస్తాడు)."

ఖుర్ఆన్ ప్రాశస్త్యాన్ని వివరిస్తూ మహనీయ ముహమ్మద్ (సఅసం) వారేమన్నారో చూడండి ! హజ్రత్ బురైదా (రజి) కథనం ప్రకారం మహనీయ ముహమ్మద్ (సఅసం) ఇలా ప్రవచించారు – "ఎవరయితే ఖుర్ఆన్‌ని పఠించాడో, దాని విద్యను అభ్యసించాడో, దాని ప్రకారం ఆచరించాడో ఆ వ్యక్తి తల్లిదండ్రులకు ప్రళయదినాన ఒక కిరీటం తొడిగించబడుతుంది. అది సూర్యుని వలే ప్రకాశమానంగా ఉంటుంది. ఇంకా అతని తల్లిదండ్రులకు రెండు ప్రత్యేక వస్త్రాలు తొడిగించబడతాయి. వాటి విలువ ముందు యావత్ప్రపంచం దిగదుడుపులా ఉంటుంది. 'ఇంతకీ ఈ వస్త్రాల ప్రదానానికి కారణం ఏమిటి?' అని వారు అడిగినపుడు, "మీ పుత్ర రత్నం ఖుర్ఆన్ పరిజ్ఞానాన్ని ఆర్జించాడు (అందుకే మీకీ పురస్కారం)" అని వారికి జవాబివ్వబడుతుంది. (సహీహ్ అత్తర్‌గీబ్ వత్తర్‌హీబ్ – హ.నెం. 1434)

అద్భుతం! అమోఘం!! అతని తల్లిదండ్రులకే ఇంత గొప్ప సన్మానం లభించినపుడు ఖుర్ఆన్ విద్వాంసుడైన వారి కుమారుడికి లభించే స్వాగత సత్కారాలు ఇంకెంత గొప్పగా ఉంటాయో!!!

దివ్య ఖుర్ఆన్ అమూల్యమైన వస్తు సామగ్రి. ఇది మన జీవన ధ్యేయాన్ని తెలుపడానికి పంపబడింది. దీన్ని చదవండి. అర్థం చేసుకోండి. ఇతరులకు నేర్పండి. దీన్ని కంఠస్థం చేయండి. దీని మహోన్నత ఉపదేశాలను పాటించండి. దీని జ్ఞాన పరిమళాన్ని మీ కుటుంబీకుల్లోనూ, బంధుమిత్రుల్లోనూ, పరిసరాల్లోనూ, సమాజంలోనూ వెదజల్లండి.

ఈ పవిత్ర సహీఫాలో మీకు సర్వం లభిస్తుంది. మీరు గనక సౌందర్యాన్ని అభిమానించే వారైతే సుందర స్వరూపుడైన అల్లాహ్‌ను మించిన సౌందర్యం ఎవరికుంది? ఒకవేళ మీరు అత్యున్నత పీఠాన్ని అలంకరించి, వైభవోపేతమైన కిరీటాన్ని ధరించాలన్న కాంక్ష కలిగి ఉంటే హాఫిజె ఖుర్ఆన్ తల్లిదండ్రులకు ఇటువంటి కిరీటం ధరించే భాగ్యం లభిస్తుందన్న సంగతిని మరువకండి! దేదీప్యమానమైన ఆ కిరీటం ముందు సూర్యుని వెలుగు కూడా దిగదుడుపే. ఒకవేళ మీకు రాజ్యాధికారుల సరసన కూర్చోవాలన్న కోరిక ఉంటే దివ్య ఖుర్ఆన్‌ను మీ జీవిత ప్రణాళికగా చేసుకోండి. ఈ గ్రంథరాజం మిమ్మల్ని స్వర్గానికి గొనిపోవటంలో అన్నిటికన్నా ప్రధాన సహాయకారి కాగలదు.

**అబ్దుస్సలామ్ ఉమరి**